**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 06.10.2023** **సమయం 130.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. దసరా సెలవుల తర్వాత అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు.
2. ముఖ్యమంత్రి అల్పాహార పథకం విద్యా వ్యవస్థలో సమూల మార్పు తెస్తుందనీ, మధ్యలోనే బడి మానేసే విద్యార్థుల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తుందని మంత్రి హరీష్ రావు అన్నారు.
3. జగిత్యాల జిల్లా కోరుట్ల లో 16.80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి భవనాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మరికాసేపట్లో ప్రారంభిస్తారు.
4. వచ్చే 10 రోజులు పగటి పూట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

-------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం:**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల జిల్లా పరిషత్ హైస్కూల్ లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ... మానవీయ కోణంలో ముఖ్యమంత్రి చంద్ర శేఖరరావు ఈ గొప్ప కార్యక్రమం ప్రారంభించారనీ చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 20 లక్షల మంది విద్యార్థులకు పౌష్ఠికాహారం అందించగలమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీలు పాటిల్, రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ రావుల శ్రీధర్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తదితరులు పాల్గొన్నారు. -పీటీసీ, రంగారెడ్డి

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-కేటీఆర్:**

సికింద్రాబాద్ వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకాన్ని మంత్రి తారకరామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్పాహారంలో ఏ ఒక్కటీ సరిగా అమలు చేయకపోయినా ఫోన్ చేయమని విద్యార్థులకు సూచించారు. -డెస్క్

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-పువ్వాడ:**

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా, దసరా కనుకగా ఈ రోజు మరో వినూత్న పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని మంత్రి ఖమ్మంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఉదయం ప్రారంభించారు. -పీటీసీ, ఖమ్మం

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-జగదీష్:**

ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని సూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఈ ఉదయం ప్రారంభించారు. అనంతరం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో కూడా మంత్రి ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యుడు బోల్లం మల్లయ్య యాదవ్ తో కలిసి మంత్రి పిల్లలకు అల్పాహరం వడ్డించారు.         పీటీసీ, సూర్యాపేట

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-విప్:**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకాన్ని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యుల బాల్క సుమన్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పథకం విద్యా వ్యవస్థను బలోపేతం చెయ్యడం తో పాటు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.       -పిటిసి, మంచిర్యాల

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-నల్గొండ:**

నల్లగొండలోని పద్మానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తో కలిసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపవుట్స్ తగ్గించడానికి ఇలాంటి పథకాలు దోహదం చేస్తాయని అన్నారు.    -పీటీసీ, నల్లగొండ

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-ఇంద్రకరణ్:**

ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని మండల పరిషత్ పాఠశాలలో దేవాదాయ, న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కలెక్టర్ వరుణ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రవిందర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.       (పిటిసి - ఆదిలాబాద్)

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-మహబూబాబాద్:**

మహబూబాబాద్ నియోజకవర్గం కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఎం.పీ మాలోత్ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేద ప్రజల ఆకలి మంట తెలిసిన ముఖ్యమంత్రి చేసే ప్రతి పని అందరికీ ఉపయోగపడేలా ఉంటుందనీ, విద్యార్థులు కడుపునిండా తిన్నప్పుడే విద్యపై దృష్టి సారిస్తారని అన్నారు. -పీటీసీ, మహబూబాబాద్

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-జనగామ:**

జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ప్రారంభించారు. -పీటీసీ, జనగామ

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-జగిత్యాల:**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎంపీ బి. వెంకటేష్ నేతతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ప్రారంభించారు. -పీటీసీ, జగిత్యాల

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం-సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ జిల్లా ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని జిల్లా జడ్పి ఛైర్పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. పీటీసీ, సిరిసిల్ల

---------------

**బ్రేక్ ఫాస్ట్ పథకం- మహేందర్:**

గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ప్రక్షాళన చేస్తున్నారని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా శివరెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్, కలెక్టర్ నారాయణరెడ్డి లతో కలిసి అల్పాహార పథకాన్ని ఆయన ప్రారంభించారు. -స్ట్రింగర్, వికారాబాద్

---------------

**షెడ్యూల్డ్-బైట్ స్టోరీ-జనగామ:**

జనగామ జిల్లాలో గత నెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఆరవ పోషణ మాసోత్సవం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారి జట్టి జయంతి తెలిపారు. మా ఆకాశవాణి ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ.. ఆయా గ్రామాలలో ఇంటింటికి సర్వే చేసినట్లు చెప్పారు. పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి పై అవగాహన, కిశోర బాలికలకు రక్తహీనత పై పరీక్షలు, సమగ్ర పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఆరోగ్య దివస్, గర్భిణుల నమోదు, పోషణ్ దివస్ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు చెప్పారు. జన ఆందోళన డాష్ బోర్డులో 2లక్షల 84వేల 568 కార్యక్రమాలను అప్లోడ్ చేసి రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానం పొందినట్లు వెల్లడించారు. -పీటీసీ, జనగామ

**.......బైట్...........**

---------------

**జగిత్యాల-హరీష్ రావు:**

జగిత్యాల జిల్లా కోరుట్ల లో 16 కోట్ల 80లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి భవనాన్ని ఈ మధ్యాహ్నం ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. -పీటీసీ, జగిత్యాల

---------------

**వాతావరణం:**

రాష్ట్రంలో వచ్చే 10 రోజులు వేడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ఉదయం, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయినా.. పగటి పూట మాత్రం 36 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉందని అన్నారు. బంగాళాఖాతంపై గంటకు 17 నుంచి 25 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. అరేబియా సముద్రంపై మాగ్జిమం గంటకు 11 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాత్రులు, ఉదయం 19- 22 డిగ్రీల సెల్సియస్, పగటిపూట 33-36 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. -డెస్క్

---------------

**కరీంనగర్-డ్రోస్ షో:**

కరీంనగర్ వాసులకు అభివృద్ధితో పాటు అహ్లాదాన్ని అందించే ఉద్దేశ్యంతో కేబుల్ బ్రిడ్జిపై డ్రోన్ షో ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్ సాధించిన అభివృద్ధిని కళ్లకు కట్టేలా రేపు సాయంత్రం డ్రోన్ షో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోని సినీ సంగీత విభావరితో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. మంత్రి గంగుల కమలాకర్ చొరవతో వీకెండ్ మస్తీ పేరిట గతంలో నిర్వహించిన పలు కార్యక్రమాలు ప్రజల ఆధరాభిమానాలు చూరగొన . మహా మహానగరాల్లో మాత్రమే నిర్వహించే డ్రోన్ షోను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తునున్నారు. -కరీంనగర్ పీటీసీ

---------------

**కామారెడ్డి-కలెక్టర్:**

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన కల్పించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ లో అంతర్ పంటలు సాగు చేసుకోవచ్చని, ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతు క్షేత్రాన్ని ఇతర రైతులు క్షేత్ర పర్యటన చేసే విధంగా చూడాలన్నారు.

వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటలకు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని కోరారు.
సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవనాధికారి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. -కామారెడ్డి పీటీసీ

---------------

**కామారెడ్డి-అదనపు కలెక్టర్:**

ఈ నెల 31 లోగా రైస్ మిల్లుల యజమానులు మిల్లింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లుల యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 25 శాతం లక్ష్యం కన్నా తక్కువ ఉన్న మిల్లు యజమానులు ధాన్యం మిల్లింగును వేగవంతం చేయాలని సూచించారు. -కామారెడ్డి పీటీసీ

---------------

**సంగారెడ్డి-ఓటర్:**

సంగారెడ్డి జిల్లాలో ఓటర్లు పెరిగారని జిల్లా రెవిన్యూ అధికారి నగేష్ తెలిపారు. మొన్న తుది ఓటర్ల జాబితా వెలువరించిన నేపథ్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... ఈ ఆగస్టు 21 నాటికి 12 లక్షల 42 వేల 090 మంది ఓటర్లు ఉండగా, తుది ఓటరు జాబితా మేరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో మొత్తం 13 లక్షల 55 వేల 958 మంది జనరల్ ఓటర్లు, 125 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు, 354 సర్వీస్ ఓటర్లు, 74 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఈపీ రేషియో కూడా సరాసరి 618 నుండి 676 కు పెరిగిందన్నారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో 1,479 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం 1,594 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. -పీటీసీ, సంగారెడ్డి

---------------